ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:19-05-2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 12 వేల 600 కోట్ల రూపాయల అంచనాలతో ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు లాంఛనంగా ప్రారంభించారు.
2. నవీకరించిన భూ రికార్డుల ద్వారా భూ వివాదాలకు ఖచ్చితమైన, శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.
3. హైదరాబాద్ పాతబస్తీ గుల్జార్ హౌస్ లో నిన్న 17 మంది మృతికి కారణమైన అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
4. రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

--------------------------

**CM**

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. 12

వేల 600 కోట్ల బడ్జెట్ తో 2లక్షల 10వేల మంది గిరిజనుల పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చేలా ఈ పథకం అమలుకానుంది. ఒక్కో యూనిట్ కు 6 లక్షల రూపాయల విలువైన వంద శాతం సబ్సిడీతో కూడిన సోలార్ పంపుసెట్లను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి అందించారు. అంతకుముందు పథకం పైలాన్ ఆవిష్కరించారు. అలాగే రైతుల పొలాలను సందర్శించారు. లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశమయ్యారు. మంత్రులతో కలిసి డ్రిప్, స్ప్రింక్లర్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అచ్చంపేట నియోజకవర్గం లో మొత్తం సౌరవిద్యుత్ ద్వారా సాగు చేసేలా చేస్తామని, ఈ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.

**--------- బైట్ రేవంత్ రెడ్డి -----------**

**PTC/NK**

------------------------------

**ADD CM**

రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిర సౌర గిరి విద్యుత్ పథకం ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. రైతులను, నిరుద్యోగులు, విద్యార్థులను ఆదుకున్న ఘనత తమకే దక్కుతుందని , తాము ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే 60 వేలు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు.

**PTC**

----------------------------

**PONGULETI**

నవీకరించిన భూ రికార్డుల రూపకల్పన ద్వారా భూ వివాదాలకు కచ్చితమైన, శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ చర్యలో భాగంగా, భూభారతి చట్టం అమలుకు మద్దతుగా 5 వేల లైసెన్స్ సర్వేయర్ల నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఈరోజు రిక్రూట్‌మెంట్ ప్రక్రియను సమీక్షించిన మంత్రి పొంగులేటి, కొత్తగా నియమితులైన లైసెన్స్ డ్ సర్వేయర్‌లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్ (TGRAC) ద్వారా గ్రామ మ్యాప్‌ల డిజిటలైజేషన్ కోసం పైలట్ ప్రాజెక్ట్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

**PN**

--------------------------------

**PONNAM**

హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ లో నిన్న 17 మంది మృతికి కారణమైన అగ్నిప్రమాదంపై లోతైన విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అగ్నిమాపక, పోలీసుతో సహా ఐదు విభాగాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ దుర్ఘటనపై జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ శాఖ, హైడ్రామా అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు చెప్పారు. ఈ ఘటనపై ఇప్పటికే

ప్రాథమిక నివేదికను అధికారులు సమర్పించారు. భవిష్యత్తులో ఇటువంటి అగ్ని ప్రమాదాలను నివారించే చర్యల్లో భాగంగా, పాత భవనాల నివాసితులు వారి భద్రత దృష్ట్యా, అగ్నిమాపక భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజెప్పడానికి స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రభుత్వం భాగస్వామ్యాలను చేస్తుందని ప్రభాకర్ తెలియజేశారు.

**DESK**

-----------------------------

**OCI PORTAL**

న్యూఢిల్లీలో నూతన ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (OCI) పోర్టల్ ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు. ఇప్పటికే ఉన్న లోపాలను పరిష్కరించడానికి వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి పోర్టల్ ప్రారంభించబడింది.

**NSD**

----------------------------

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని హరిత పారిశ్రామిక పార్కులో ఉన్న రమణి ఇండస్ట్రీస్‌ను బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్ ఈ రోజు సందర్శించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ (DRDO) సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్న పర్యావరణ హితమైన బయో డీగ్రేడబుల్ సంచుల తయారీ ప్రక్రియను పరిశీలించారు. పరిశ్రమలో తయారీ విధానాలు,

పరికరాల పనితీరు, వాతావరణంపై దీని ప్రభావాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**పీటీసీ/యాదాద్రి భువనగిరి**

----------------------

**Neelam**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నీలం సంజీవ రెడ్డి 25 జులై 1977 నుండి 25 జులై 1982 వరకు దేశ ఆరవ రాష్ట్రపతిగా పదవి నిర్వహించారు.

**NSD**

----------------------

**RTC**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఆదిలాబాద్ డిపో, బస్ స్టేషన్‌లను ఈరోజు తనిఖీ చేసి, నిర్వహణ సేవలు, ప్రయాణికుల సౌకర్యాలు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బందితో ముచ్చటించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ

**-------- బైట్ సజ్జనార్ ----------**

**PTC/MCHL**

----------------------

**ARREST**

ఉగ్రవాద సంస్థ ఐసిస్ సౌదీ అరేబియాకు చెందిన సహాయకుడితో సంపర్కంలో ఉన్న సిరాజ్, సమీర్ లను  హైదరాబాద్ నగరంలో పేలుళ్లకు కుట్ర పన్నారనే అనుమానంతో నిన్న అరెస్టు చేశారు. ISIS హ్యాండ్లర్ ఆదేశాల మేరకు వీరు అనేక సమావేశాలు నిర్వహించినట్లు ఈరోజు ఒక పత్రికా ప్రకటనలో పోలీసులు తెలియజేశారు. వీరిలో ఇద్దరికి టిఫిన్ బాక్స్ బాంబుల తయారీ బాధ్యతలు అప్పగించగా, మిగిలిన నలుగురు హైదరాబాద్ చుట్టుపక్కల నిర్ధిష్ఠ లక్ష్యాలను గుర్తించేందుకు రెక్కి నిర్వహించారు. సిరాజ్, సమీర్ లతో కూడిన ఆరుగురు సభ్యుల ముఠా మూడు రోజులుగా హైదరాబాద్‌లో మకాం వేసినట్లు పోలీసులు తెలిపారు. సిరాజ్ ఆన్‌లైన్ ద్వారా టిఫిన్ బాక్సులు, వైర్లు, రిమోట్ సెల్‌లు ఆర్డర్ చేశాడు. ఇద్దరినీ విజయనగరం కోర్టు 14 రోజుల రిమాండ్‌కు పంపింది. సిరాజ్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరానికి చెందిన వ్యక్తి కాగా, సమీర్ హైదరాబాద్ వాసి.

**PN**

---------------------

**సింధూర్ ర్యాలీ**

ఆపరేషన్ సింధూర్ తో మహిళా శక్తిని ప్రపంచానికి భారతదేశం చాటిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు  మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు.. ఆపరేషన్ సింధూర్  లో పాల్గొన్న  కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండ్ వ్యోమికా సింగ్ కు మద్దతుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహిళలు పెద్ద ఎత్తున  ర్యాలీ నిర్వహించారు..

**stringer/MBBN**

------------------------

## WEATHER

రానున్న ఐదు రోజుల్లో తెలంగాణ అంతటా కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. రానున్న మూడు రోజులపాటు తెలంగాణలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సూచించింది. గత 24 గంటల్లో నారాయణపేట జిల్లాలో భారీ వర్షపాతం నమోదైంది, అదే సమయంలో మరికొన్ని ప్రాంతాల్లో కూడా వర్షం కురిసింది. ఆదిలాబాద్‌లో అత్యధికంగా 39.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

**PN**

**-------------------------**



**CM:** Chief Minister Revanth Reddy today launched the ambitious 12,600 crore rupees "Indira Saura Giri Jal Vikasam" scheme at Macharam village in Amrabad Mandal of Nagarkurnool district. The scheme is aimed at enhancing irrigation and water accessibility in tribal and remote areas through solar powered solutions. As part of the initiative, the State government will provide a 100 per cent subsidy of 6 lakh rupees per unit to eligible beneficiaries. During the launch event, the Chief Minister distributed solar pump sets to farmers and other beneficiaries. Chief Minister Revanth Reddy also visited farmers' fields to inspect the implementation of drip and sprinkler irrigation systems. The Chief Minister interacted with the beneficiaries of the scheme later. He stated that steps would be taken to generate additional income by installing solar panels in agricultural fields alongside the solar pump sets. Revanth Reddy emphasised the importance of spreading

awareness about the scheme among tribal communities and suggested that the Achampet constituency be developed as a model for the entire country. He directed officials to ensure that solar pump sets replace electric pump sets and that all farmers in the constituency receive installations within 100 days. PTC/NK 16

**PUSHKARALU:** Kaleshwaram is witnessing a spiritual spectacle as thousands of devotees continue to pour in for sacred Saraswati Pushkaram located in Jayashankar Bhupalpally district. From the early hours of today, devotees have been arriving in large numbers to take holy dips in the river, seeking blessings during the auspicious Pushkaram period. District Collector Rahul Sharma and other officials are supervising the arrangements round the clock. PTC/PP 6

**WEATHER:** Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places across Telangana during the next five days. The Meteorological Centre said in its daily weather report today, that maximum temperatures are expected to remain below normal by 3–5 degrees Celsius in Telangana for the next three days. Heavy rainfall was recorded at isolated places in Narayanpet district during the past 24 hours, while a few other parts of the State also received rain during the same period. The highest maximum temperature of 39.8 degrees Celsius was recorded at Adilabad, the report added. PN 8



**BAIL:** Four convicts in the Obulapuram Mining Company (OMC) case have approached Telangana High Court seeking bail. Former minister Gali Janardhana Reddy, along with Srinivas Reddy, Rajagopal, and Ali Khan filed petitions claiming that there is insufficient evidence to justify their conviction. During the hearing, the petitioners argued that they had not violated any conditions when bail was granted to them earlier. They assured the court that they would comply with

all legal conditions if bail is granted again. They are currently lodged in Chanchalguda jail in Hyderabad. DESK 8

**PONNAM:** State Transport Minister Ponnam Prabhakar said today that the State government has asked five departments, including fire and police, to enquire into the devastating fire in a building that left 17 people dead and submit a report. The officials of GHMC, fire, police, revenue department and the HYDRAA would jointly probe the tragedy and submit a report to the government, Prabhakar, in-charge minister for Hyderabad, told officials have already submitted a preliminary report on the incident.As part of measures to prevent such fire mishaps in future, the government would involve local public representatives to impress upon residents of old buildings to install fire safety measures in the interest of their safety. DESK 9

**OCI PORTAL:** Union Home Minister Amit Shah today launched the new Overseas Citizen of India (OCI) portal in New Delhi. The portal has been started to address existing shortcomings and enhance the user experience. The Ministry of Home Affairs said that the new OCI portal has been developed in light of significant technological advancements over the past decade and feedback received from OCI cardholders. NSD 5



**IPL:** In IPL Cricket, Lucknow Super Giants will lock horns with Sunrisers Hyderabad in a must win match at the Ekana Cricket Stadium in Lucknow this evening. The match will begin at 7:30 PM. Yesterday, Gujarat Titans defeated Delhi Capitals by 10 wickets at the Arun Jaitley Stadium in New Delhi. NSD 4

**NEELAM BIRTH ANNIV.:** President Droupadi Murmu today paid floral tributes to former President Neelam Sanjiva Reddy on his birth anniversary at Rashtrapati

Bhavan. Neelam Sanjiva Reddy served as the sixth President of India from 25th July 1977 to 25th July 1982. NSD 3

**ARREST:** The Hyderabad city police revealed that the Siraj and Sameer who were arrested yesterday on suspicion of plotting blasts in Hyderabad city were in touch with an ISIS handler from Saudi Arabia. In a press release today, the police informed that several meetings were conducted on the orders of an ISIS handler. Two of them were assigned to make tiffin box bombs, while the remaining four conducted a recce to identify potential targets around Hyderabad. Police said Siraj and Sameer were part of six member gang which allegedly stayed in Hyderabad for three days. Siraj had ordered tiffin boxes, wires and remote cells through online. Both men have been sent to remand for 14 days by the Vizianagaram court. While Siraj hails from Vizianagaram in Andhra Pradesh, Sameer is a Hyderabadi. PN 10

**PONGULETI:** State Revenue, Housing, Information, and Civil Relations Minister Ponguleti Srinivasa Reddy has announced that the State government is taking firm steps to provide a permanent solution to land disputes through the creation of accurate and updated land records. As part of this initiative, the government invited applications for the appointment of 5,000 licensed surveyors to support the implementation of the Land India Act. Reviewing the recruitment process today, Minister Ponguleti instructed officials to finalise all preparations for the training program to the newly appointed licensed surveyors. The Minister also announced the launch of a pilot project for the digitisation of village maps through the Telangana Remote Sensing Applications Center (TGRAC). The process will begin in three villages over the next two days—Lingala in Lingala mandal of Nagarkurnool district, Takkalapalli in Mallial mandal of Jagtial district, and Peddakorukondi in Kallur mandal of Khammam district. PN 14

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 19TH MAY, 2025**
**SDP:HR (Released at 17:34) PAGE NO: 04**

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy launches ambitious 12,600 crore rupees "Indira Saura Giri Jal Vikasam" scheme at Macharam village in Amrabad Mandal of Nagarkurnool district.
2. State Revenue Minister Ponguleti Srinivasa Reddy says State government is taking firm steps to provide a permanent solution to land disputes through creation of accurate and updated land records.
3. State Transport Minister Ponnam Prabhakar says State government has asked five departments, including GHMC, fire and police, to enquire into the devastating fire in a building in Old City leaving 17 people dead and submit a report.
4. Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places across Telangana during the next five days.

**ORDER**

CM – PONGULETI – PONNAM – OCI PORTAL-

**BREAK**

NEELAM BIRTH ANNIV - PUSHKARALU – RTC - ARREST – WEATHER- – IPL –- BAIL - OTHER ITEMS IF ANY.....

**RTC:** Telangana State Road Transport Corporation (TGSRTC) Managing Director V C Sajjanar inspected Adilabad depot and bus station today and reviewed operational services, passenger amenities, and staff performance. During the visit, Sajjanar interacted with drivers, conductors and garage staff. Commending the dedication of RTC employees, Sajjanar said. TGSRTC has been acquiring new buses in alignment with increasing passenger demand. He stated that efforts are underway to ensure bus connectivity to every village particularly in the Adilabad region. He also engaged with passengers at the bus station, distributing keychains embedded with QR codes linking to information about RTC services.**(SB)**PTC/MCHL 10